


# నవభూమి వరంగల్

అనుబంధం

సోమవారం 04 నవంబర్,2024 పేజీలు:4

www.epaper.navabhoomi.in


# గీత దాటితే వేటు



**చెల్పూర్ –నవభూమి:** వాహనాలు నడిపే డ్రైవర్లు రోడ్డు భద్రత నిబంధనలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు.దీంతో ప్రమాదాల బారిన పడి చాలా మంది మృత్యువాత పడి కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన సంఘటనలు అనేకం. దీంత అధిక వేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై జిల్లా పోలీస్, రవాణాశాఖ చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనలు అతిక్రమించిన వారి లైసెన్స్‌లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నారు. అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గతేడాది నుంచి ఇప్పటి వరకు 171 మంది వాహనదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేశారు.171 మంది లెసెన్సులు తాత్కాలిక రద్దు నిబంధనలు పాటించని వ్యక్తులకు గతేడాది 123 మంది, ఈ సంవత్సరం 48 మంది లైసెన్స్‌లను తాత్కాలిక రద్దు చేశారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాలకు చెందిన వారు ఈ జిల్లాలో నిబంధనలు పాటించకుండా ప్రమాదాలకు కారణం అవడం, అధికలోడ్‌తో వెళ్తూ పట్టుపడిన 140 మంది లైసెన్స్‌లను సైతం తాత్కాలికంగా రద్దు చేయాలని సంబంధిత జిల్లాల రవాణా శాఖ కార్యాలయాలకు భూపాలపల్లి జిల్లా రవాణాశాఖ నుంచి లేఖలు అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఏడాది నెల రోజుల పాటు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. మైనర్లు వాహనాలు నడిపి పట్టుపడితే సదరు తండ్రిపై కేసు నమోదు చేయడం, లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే సంబంధిత వాహన యజమానిపై కేసులు నమోదు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.రోడ్డు నిబంధనలు పాటించాలి : సంధాని, జిల్లా రవాణాశాఖ అధికారి వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలి. నిత్యం రవాణాశాఖ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి వాహనాల ధ్రువ పత్రాలను పరిశీలిస్తున్నాం. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. రోడ్డు ప్రమాదంలో ఎవరైనా గాయపడితే ఆసుపత్రికి తీసుకెళ్లి సహకారం అందించాలి. రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకువెళ్తే కేసులు నమోదవుతాయని చాలా మంది భయపడుతుంటారు. ఎలాంటి కేసులు నమోదు కావు. రోడ్డు ప్రమాదంలో మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారు. అలాంటి వ్యక్తులను ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన వ్యక్తులకు ప్రభుత్వం నుంచి రూ.5 వేల బహుమతి సైతం ఉంటుంది. డ్డు భద్రత నిబంధనలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. దీంతో ప్రమాదాల బారిన పడి చాలా మంది మృత్యువాత పడి కుటుంబంలో పెద్ద దిక్కును కోల్పోయిన సంఘటనలు అనేకం. దీంత అధిక వేగం, నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమవుతున్న వారిపై జిల్లా పోలీస్, రవాణాశాఖ చర్యలు తీసుకుంటోంది. ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనలు అతిక్రమించిన వారి లైసెన్స్‌లను తాత్కాలికంగా రద్దు చేస్తున్నారు.

అందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో గతేడాది నుంచి ఇప్పటి వరకు 171 మంది వాహనదారుల లైసెన్సులను తాత్కాలికంగా రద్దు చేశారు.అధిక లోడ్‌తో నిత్యం ప్రమాదాలు..జిల్లాలో ముఖ్యంగా ఇసుక, బొగ్గు, బూడిద లారీలు ఎక్కువగా ప్రయాణిస్తాయి. ఇసుక లారీలు నిబంధలకు విరుద్ధంగా అధిక లోడ్‌తో వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

అధిక లోడ్‌తో వెళ్తున్న వాహన డ్రైవర్ల లైసెన్స్‌ను 3 నెలల పాటు తాత్కాలిక రద్దు చేస్తున్నారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తుల మృతికి కారణమైతే 6 నెలల పాటు లైసెన్స్ రద్దు చేస్తున్నారు. ఇలాంటి కఠిన చర్యలు చేపట్టిన నిత్యం ప్రమాదాలు సంభవిస్తున్నాయి. పోలీస్, రవాణా శాఖ మరింత నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.


# కఠినంగా చర్యలు తీసుకోవాలి





## కబ్జా చేసిన వారిని వదిలిపెట్టం.. మంత్రి పొంగులేటి

# మాస్ వార్నింగ్



**వరంగల్:–నవభూమి:** వరంగల్‌ను తెలంగాణకు రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దశాబ్దాల కాలంగా సమస్యల్లో ఉన్న మామునూర్ ఎయిర్ పోర్ట్‌కు అవాంతరాలు తొలగిపోయాయని చెప్పారు. ఇవాళ(ఆదివారం) వరంగల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామని మాటిచ్చారు. భద్రకాళి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని హామీ ఇచ్చారు. భద్రకాళి చెరువును కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

## మానుకోట నందనవనం...

# సౌకర్యాల లోపం



## పలు శుభకార్యాల్లో పాల్గొన్న దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం,నవంబర్ 3 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం లోని విలాసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పూశాల శశికాంత్ పుత్రిక సంహిత కర్ణవేధిక మహోత్సవంలో ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొని అమ్మాయి సంహితను ఆశీర్వదించాడు.అలాగే పూసాల శశికాంత్ కుమారుడు దేవాన్స్ మొదటి పుట్టిన రోజు వేడుకలలో పాల్గొని చిన్నారుడు దేవాన్స్ ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం

### స్వాగతం పలికిన ఎంపి,ఎమ్మెల్యేలు



**పాలకుర్తి నవభూమి నవంబర్ (3)** హన్మకొండకు విచ్చేస్తున్న తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హెలిప్యాడ్ వద్ద వరంగల్ ఎంపి డాక్టర్ కడియం.కావ్య,మాజి ఉపముఖ్యమంత్రి,స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే కడియం. శ్రీహరి,పరకాల ఎమ్మెల్యే రేవూరి. ప్రకాష్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డిలు స్వాగత%శీ% పలుకుతూ పుష్పగుచ్చాలను అందజేస్తూ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు

**కాటారం,నవంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.మధుసూదన్ ఆదేశాల మేరకు ఇంక్వయిరి టీమ్ సభ్యులు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.శ్రీదేవి,ఎన్ సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.రవి రాథోడ్ లు ఆదివారం రోజున కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడు రోజుల క్రితం కాటారం ప్రభుత్వ హాస్పిటల్ నుండి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసిన గర్భిణీ స్త్రీ గురించి విచారణ చేపట్టారు.విచారణలో భాగంగా కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్. మౌనిక ను గర్భిణీ స్త్రీ నీ రెఫర్ చేసిన విషయాలను అడిగి తెలుసుకొని విచారణ చేసారు.ఆదివారం రోజున జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు విచారణ చేసిన రిపోర్ట్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కి అందజేయడం జరుగుతుందని ఇంక్వయిరి టీమ్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.శ్రీదేవి,ఎన్ సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్.రవి రాథోడ్,కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్.మౌనిక, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మానుకోట నందనవనం...

# సౌకర్యాల లోపం










**మహమ్మద్ అక్బర్-మహబూబాబాద్ టౌన్ నవంబర్ 3 (/ నవభూమి ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా జమాండ్లపల్లిలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి చేసిన మానుకోట నందనవనం అర్బన్ ఫారెస్ట్ పార్క్ ప్రస్తుతం ప్రజలకు అందుబాటులో ఉన్న ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలలో ఒకటి. ప్రకృతి అందాలను ఆస్వాదించాలనే ఉద్దేశంతో ఇక్కడికి తరచూ పర్యాటకులు వస్తుంటారు. పర్యాటకులు పార్క్‌లో ప్రవేశించడానికి ప్రతి వ్యక్తి నుంచి 20 రూపాయల చొప్పున టికెట్ రూపంలో వసూలు చేయడం, వారి వాహనాలకు సైతం అదనంగా 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ టికెట్ వసూళ్ల ద్వారా నైనా సౌకర్యాలను మెరుగుపరచాలన్న ఆశతో వచ్చే పర్యాటకులు, పార్క్‌లో సరైన సౌకర్యాలు లేకపోవడంతో వారిలో అసంతృప్తి వ్యక్తమవుతోంది.అరకొర సౌకర్యాలు:ప్రధానంగా పర్యాటకులు త్రాగునీరు కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ఆ ప్రదేశంలో త్రాగునీటి సదుపాయం లేకపోవడం వారిని నిరాశపరుస్తోంది.వేసవి కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది.శౌచాలయాల లేమి:ఇక్కడ టాయిలెట్ సదుపాయం చాలా అరకొరగా ఉంది. చాలామంది పర్యాటకులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చేటప్పుడు తగిన శుభ్రత ఉన్న టాయిలెట్ల కొరత వలన ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఈ సమస్యతో మరింత ఇబ్బంది పడుతున్నారు. టాయిలెట్ల సంఖ్య తక్కువగా ఉండటం, ఉన్న టాయిలెట్లు శుభ్రంగా లేకపోవడం, వాటిల్లో నీటి సౌకర్యం లేకపోవడంతో వచ్చిన సందర్శకులు మౌలిక సౌకర్యాల కోసం ఇబ్బంది పడుతున్నారు.శౌచాలయాల నిర్వహణలో సక్రమ శుభ్రత పాటించకపోవడం వల్ల పర్యాటకులు అసంతృప్తిగా ఉన్నారు.మహిళలు, పిల్లలు పర్యటిస్తుండటంతో వీటిని తక్షణమే పెంచాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పార్క్ నిర్వహణలో లోపాలు :పార్క్‌లో ఉన్న పారిశుద్ధ్యం సమస్య ఒక కీలక సమస్యగా ఉంది. శుభ్రతను తగినంతగా పాటించకపోవడంతో పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ మొక్కల సంరక్షణ లోపించడం, పూల తోటల సరిగా సంరక్షణ లేకపోవడం వల్ల పచ్చదనం తగ్గిపోతోంది. శానిటేషన్ సదుపాయాల లోపం:శానిటేషన్ సదుపాయాలు సరైన స్థాయిలో లేకపోవడం వల్ల మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్క్ ను సందర్శించే పిల్లలకు కూడా ఈ సమస్యలు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి.భద్రతా ఏర్పాట్లు మరియు సీసీ కెమెరాల లేమి:భద్రతా ఏర్పాట్లు సరిగా లేకపోవడం పర్యాటకుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అనవసర సంఘటనలు జరగవచ్చనే భయం పర్యాటకుల్లో నెలకొంటోంది. ఇలాంటి పర్యాటక ప్రదేశాల్లో సీసీ కెమెరాలు, భద్రతా సిబ్బంది వంటి ఏర్పాట్లు అవసరమని పర్యాటకులు కోరుతున్నారు.ప్రజల అసంతృప్తి మరియు డిమాండ్లు:ప్రతి వ్యక్తి, వాహనంపై వసూలు చేస్తున్న 20 రూపాయల ఫీజుతో కూడిన టికెట్ వ్యవస్థ ఉన్నప్పటికీ, పార్క్ నిర్వహణలో కనీస సౌకర్యాలు కూడా అందుబాటులో లేకపోవడం పట్ల పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు అటవీ శాఖను సంప్రదించి, పార్క్‌లో తాగునీరు, టాయిలెట్లు, భద్రతా ఏర్పాట్లు,వంటి సౌకర్యాలను మెరుగుపర్చాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణ చర్యల అవసరం:ప్రస్తుతం ఈ పార్క్ లో సౌకర్యాల సమస్యలు అధికంగా ఉన్నాయి. పార్క్ సందర్శకులకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాల లోపంతోనే కాకుండా, నిర్వహణలో ఉన్నటువంటి సమస్యలు కూడా ఈ స్థలాన్ని సందర్శకులను ఆకర్షించలేకపోతున్నాయి. స్థానిక పర్యావరణ ప్రియులు, సేవాసంస్థలు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం వేగంగా స్పందించి ఈ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.వివరణ:ఇదే విషయమై సంభందిత పార్క్ ఇన్చార్జి ని వివరణ కోరగా, సమస్యలు ఉన్న మాట వాస్తవమేనని, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిధులకోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే సమస్యలు పరిష్కరించి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.మానుకోట నందనవనం ఫారెస్ట్ పార్క్‌లో పర్యాటకులకు సరైన సౌకర్యాలు అందించేందుకు రాష్ట్ర అటవీ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలి. పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలు అందించడంతో పాటు పార్క్ నిర్వహణను పటిష్టం చేయడం ద్వారా పర్యాటకుల రాకను ప్రోత్సహించవచ్చు.ఈ పర్యాటక ప్రదేశాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.తగిన చర్యలు అమలు చేయడం ద్వారా మహబూబాబాద్ జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి తోడ్పడవచ్చు.



# నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి నవంబర్ 3 (నవభూమి):** రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన కందుకూరు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నిరుపేద కుటుంబానికి చెందినటువంటి లక్ష్మి కుటుంబానికి నిత్యవసర సభ్యులు పంపిణీ చేసిన పరపాటి శ్రీనివాస్ రెడ్డి.లక్ష్మీ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబమని గుర్తించి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటామని మీడియాతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏతాకుల మధుకర్ రెడ్డి , యాదవ రెడ్డి ,కోల సంపత్ ,ఎండి యూసుఫ్ ,విజయ, సోములు ,సుమలత, ఉపేంద్ర ,ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# ఐత రవీందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**రాయపర్తి నవంబర్ 3 (నవ భూమి) :**రాయపర్తి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు ఐత రవీందర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పూస మధు, ఆశ్రఫ్ పాషా, ఎండీ అక్బర్, కొమ్ము రాజు, సంకినేని ఎల్లస్వామి,చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఐత జంపి, పిరని రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శరణ్య సుస్మితలను ఆశీర్వదించిన రాయపర్తి మండల నాయకులు

**రాయపర్తి నవంబర్3 (నవ భూమి) :**రాయపర్తి మండలం అరే గూడెం గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కదుదుల నర్సింహా సోదరుడు కదుదుల సంపత్ కూతుర్లు శరణ్య, సుస్మితలసారి ఫంక్షన్ వేడుకలో పాల్గొని ఆశీర్వదించిన రాయపర్తి మండల నాయకులు పూస మధు, పెండ్లి సుధాకర్ రెడ్డి, అష్రాఫ్ అలీ ,కొమ్ము రాజు, సంకినేని ఎల్లస్వామిలితదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్ నవభూమి ప్రతినిధి నవంబర్(3)** జిల్లాలోని గీసుకొండ.మండలం కొమ్మాల ప్రభుత్వపాఠశాలలో201112సంవత్సరంలో పదవతరగతి చదివిన పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.పాఠశాల రోజుల్లో గడిపిన చిన్న నాటి జ్ఞాపకాలను విద్యార్థులు గుర్తు చేసు కొని ఒకరితో ఓకరు ఆత్మీయతను పంచుకు న్నారు. వారికి విధ్యనేర్పిన గురువులను ఈ సంధర్భంగా ఘనంగా సన్మానించారు. అనం తర%శీ%పాఠశాలఆవరణలోఉపాధ్యాయులతో కలిసి మొక్కలను నాటారు. ఈకార్యక్రమ%శీ%లో ఉపాధ్యాయులు భిక్షపతి,సుదాకర్, కుమార స్వామి,నారాయణ,అనితారాణి,రామ్ మనో హర్,సుధీర్ బాబు, సునీత దేవి,విద్యార్థులు జే.స్వప్న,వి.సునీత, టి కొమలత,టి. సతీష్, కే వంశీ,జె సతీష్,జె రవి,ఎండి.చాంద్,పాషా, ఎస్.త్రినేష్,పి.అఖిల్, పాల్గొన్నారు.

# పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన దుద్దిల్ల శ్రీనుబాబు

**కాటారం,నవంబర్ 3 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలో ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మండలంలోని విలాసాగర్ గ్రామంలో మహమ్మద్ నబీ ఇటీవలనే మృతి చెందగా వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అలాగే గంగారం ఎక్స్ రోడ్ లో బొమ్మ పోచిరెడ్డి మృతి చెందగ వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేసాడు.ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,కాటారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చీమల సందీప్,తెప్పల ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కామిడి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకోవాలి

## వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించి శిశువు మరణానికి కారణమైన బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదుకర్ డిమాండ్





**కాటారం,నవంబర్ 3 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం రోజున బాధిత మహిళలను కలిసి వివరాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు.జిల్లా వైద్యాధికారి కి ఫోన్ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాటారం మండలం లోని దంతలపల్లి గ్రామానికి చెందిన తోట హరిత గత సోమవారం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ కోసం అడ్మిట్ అవ్వగా డాక్టర్ మౌనిక సాధారణ డెలివరీ అవుతుందని చెప్పి మూడు రోజులు హాస్పిటల్ లో ఉంచి సరి అయిన వైద్యం అందించక పోవడంతో కడుపులో శిశువు చనిపోవడం జరిగిందని అన్నారు.వైద్యుల నిర్లక్ష్యంతో శిశు వు మరణించిందని,రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందించడం లేదని ఆరోపించారు.సమస్యలపై స్పందించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని,ఈ విషయంపై కలెక్టర్,స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాద్యుల పై చర్యలు తీసుకోవాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాటారం మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్, జక్కు శ్రావణ్ కుమార్, పంతకాని సడువలి,వంగల రాజేందర్,ఊర వెంకటేశ్వరరావు,మందల లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవరెడ్డికూతురు వివాహామహొత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి

**జనగామ నవభూమి ప్రతినిధి నవంబర్(3)** రాష్ట్ర ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి–సుజాతల కూతురు వివాహ మహొత్సవానికి హన్మకొండలోని మడికొండ సత్యసాయి కన్వెన్సన్ హాల్లో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి అనుముల.రేవంత్ రెడ్డి ఆదివారం ముఖ్యఅతిథులుగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభా కంక్షలుతెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య మంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి. విక్రమార్క, మంత్రులు, ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, కోమటిరెడ్డి. వెంకట్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.



## ఝాన్సీ రెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**పాలకుర్తి నవభూమి నవంబర్ (3)** హైదరాబాద్లోని బంజారాహిల్స్లో నివసిస్తున్న పాలకుర్తికాంగ్రెస్పార్టీఇన్చార్జి హను మా%శీ%డ్ల.ఝాన్సి రాజేందర్ విశ్రాంతి పొందు తున్న స్వగృహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి అనుముల.రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్య క్షులు మహేష్ కుమార్ గౌడ్లు ఆదివారం కలసి పరామర్శించారు..కాంగ్రెస్ పార్టీ పాల కుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరెడ్డి అక్టోబర్3వతేదిన మహబూబా బాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన డంతోప్రమాదవశాత్తువేదికకూలినది.దాంతోకాలు విరగడం వల్ల తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులోనీ ప్రవేట్ ఆసుపత్రిలో చికి త్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజా రాహిల్స్లో ఝాన్సి రెడ్డి తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నారు.విషయం తెలుసు కున్న సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వసలహాదారు వేం.నరేం దర్ రెడ్డి, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డిలు ఝాన్సీరెడ్డిని కలసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగాకోలుకొని ప్రజలమధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు.ఝాన్సీరెడ్డిని పరామర్శించ డానికి బంజారాహిల్స్ కు విచ్చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వసలహాదారు నరేందర్రెడ్డి లను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేమామిడాల.యశస్వినిరెడ్డి మర్యాద.పూర్వకంగా కలసి స్వాగతంతో ఘన%శీ%గా ఆహ్వానిస్తూ పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహంలో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**పాలకుర్తి నవభూమి. నవంబర్ 3:** హన్మకొండలోని మడికొండ సత్యసాయికన్వె న్షన్ హాల్లో జరిగినటువంటి తెలంగాణరాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహమహోత్సవ వేడుకలో పాల కుర్తి ఎమ్మెల్యే మామిడాల.యశస్విని రెడ్డి శనివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిశుభాకాంక్షలుతెలిపినారు.అంతకు ముందు అదే వివాహమహోత్సవానికి ముఖ్యఅతిథులుగావిచ్చేస్తున్నసీఎంరేవంత్ రెడ్డిని హెలిపాడ్ వద్ద సహచరఎమ్మెల్యేలతో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఘన%శీ%గా పలికారు.

## ధోతి,సారీ ఫంక్షన్లో పాల్గొన్న - మండల నాయకులు



**రాయపర్తి నవంబర్ 3 (నవభూమి) :**రాయపర్తి మండల కేంద్రంలోని నారోగోని శ్యాంప్రసాద్ మనవడు, మనవరాలు యొక్క దోతి మరియు సారి కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించిన మండల నాయకులు ఈ కార్యక్రమంలో నయిం ,అస్గర్ ,ఉస్మాన్, కంది ప్రభాకర్ ,మహేందర్, రాము తదితరులు పాల్గొన్నారు

## కులగణనపై తీసుకున్న నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది

### కులగణన ద్వారా అన్ని కులాలకు సమాన న్యాయం

### జిల్లా కాంగ్రెస్ నాయకుడు బిసి నేత సాయి ప్రభాకర్



**వరంగల్ నవభూమి ప్రతినిధి నవంబర్ (3)** 75[illegible] మొట్టమొదటిసారిగా రాహుల్గాంధీ నిర్ణయం మేరకు తెలం గాణ రాష్ట్రప్రభుత్వం మీరెంతో మీకంతమన మెంతోమనకంత అనేనినాదంతో తెలంగాణ రాష్ట్ర సామాజిక ఆర్థిక విద్యరాజకీయ ఉపాధికై కులగననసర్వే ఈనెల6నుండి మొదల వుతుంది.ఇది రాహుల్ గాంధీ తీసుకున్న కులగరణ నిర్ణయం దేశచరిత్రలో నిలిచిపో తుంది.ఇది చాలా పెద్ద నిర్ణయం దీని ద్వారా అన్ని కులాలకు సమాన న్యాయం జరుగుతుంది ముందు కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలలో అమలుచేయబోతుంది తరువాత తద్వారా దేశంమొత్తం కూడాకులగననఅమలుచేయా లని రాహుల్ గాంధీ సంకల్పం. ఈదేశంలో ఎన్నికులాలు ఎవరెంతవాటా ఉన్నారో లెక్క తెలుస్తుంది.అందరికీ సామాజిక న్యాయం చేయాలన్నదే రాహుల్ సంకల్పంఇది.చరిత్ర లో నిలిచిపోతుంది.బిఆర్ఎస్ పార్టీ సమగ్ర కులసర్వేఅని చెప్పి దేశ%శీ%మొత్తం మీద ఉన్న తెలంగాణప్రాంతంలోని వాళ్లందర్నీ రప్పించి సమగ్రసర్వే చేసినారు.కానీ నివేదికను ఇవ్వకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం భయపడి ఈ యొక్క సర్వే బయట పెట్టలేదు ఎందుకు బయట పెట్టలేదు టిఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు బిజెపి పార్టీ బీసీ ప్రధాని అని చెప్పుకునే నరేంద్ర మోడీ కులగల పై రాహుల్ గాంధీ పార్లమెంటులో తన గలమెత్తి మాట్లాడుతుంటే కులగనన పై స్పందించకుండా బీసీవ్యతిరేకిగా మిగిలా రు.రాష్ట్రంలోని దేశంలోనీ అందరికీ సమాన త్వం విద్యా ఉపాధి రాజకీయ సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యం. ఈఅంశంపై ప్రతిపక్ష మైనటువంటి బిఆర్ఎస్, కేంద్రంలోను అధికారంలో ఉన్న బిజెపి ఇక మాపని అయిపోయిందని జీర్ణిం చుకోలేకపోతున్నాయి. ఈయొక్క కులగన సర్వేకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలం అందరం సర్వేలో పాల్గొని అధికారులకు సహకరించి సక్సెస్ చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు బిసినేత సాయిలి ప్రభాకర్ ప్రజలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కోరారు

## ఓరుగల్లు ఓటర్లు.. 30,32,758

**మహబూబాబాద్:-నవభూమి:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఏడాది ఫిబ్రవరి 8 నుంచి అక్టోబరు 20 వరకు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, సవరణల చేపట్టింది. దీని అనంతరం ఇటీవల డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రకటించింది.ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 శాసనసభ నియోజకవర్గాల్లో 30,32,758 మంది ఓటర్లున్నారు. 14,86,220 మంది పురుష ఓటర్లు ఉండగా, 15,46,039 మంది మహిళలు ఉన్నారు. అంటే 59,819 ఎక్కువగా వనితలున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే వరంగల్ జిల్లాలో 18,110, హనుమకొండలో 11,398, జనగామ 10,622, మహబూబాబాద్ 9,795, ములుగు 6023, భూపాలపల్లిలో 3871 మంది మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. 499 మంది థర్డ్జెండర్ ఓటర్లున్నారు.

## అన్ని వర్గాల భవిష్యత్తుకు పునాది



**మహబూబాబాద్-నవభూమి:** సమగ్ర కుటుంబ జనగణన కార్యక్రమం అన్ని వర్గాల భవిష్యత్తుకు పునాదిగా మారుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యుడు డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు.శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కుటుంబ జనగణన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి నుంచి పేదలు, బడుగు, బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల మేలు కోరుతూ అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. అత్యధిక జనాభా కలిగిన వెనకబడిన వర్గాల కోసం తెలంగాణలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి బీసీల కులగణనకు కార్యరూపం ఇచ్చారన్నారు. బీసీలకు ప్రయోజనం కలిగించాలనేదే ప్రధాన లక్ష్యం అయినప్పటికీ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ఆర్థిక, రాజకీయ, విద్యా స్థితిగతులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ నెల 6 నుంచి చేపట్టిన సకల కుటుంబ జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉందన్నారు.నియోజకవర్గంలోని కార్యకర్తలు, నాయకులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ప్రతి కుటుంబం తమ స్థితిగతులను గోప్యంగా ఉంచకుండా ప్రతి సమాచారం అందించాలన్నారు. కుల గణనతో సమాజంలో అందరికీ సమాన హక్కులిచ్చే అవకాశం ఉంటుందన్నారు. సర్వే ఆధారంగానే బీసీల రిజర్వేషన్, సంక్షేమ పథకాల అమలు ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే భారాస నేతలకు మింగుడు పడడం లేదన్నారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకుతిని అరగక రోడ్లపై బొర్లుతున్నారని ఆరోపించారు. డిసెంబరు 9 నాటికి సమగ్ర సర్వే పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్కు పంపిస్తామన్నారు. అక్కడ బిల్లు ఆమోదం కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు.ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ మాట్లాడుతూ ఈ కులగణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలవుతాయన్నారు. ఇంటింటి సర్వేకు వచ్చినప్పుడు 56 ప్రశ్నలతో ఉన్న అంశాల పత్రాలను సమగ్రంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ దగ్గరుండి వాటి వివరాలను అందించాలన్నారు. ఈ కులగణన దేశానికే ఆదర్శంగా మారనుందన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్చంద్రెడ్డి, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, కేసముద్రం మార్కెట్ ఛైర్మన్ ఘంటా సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సీపీఐ, సీపీఎం నాయకులు కుమార్, రాజమౌళి పాల్గొన్నారు.

## వరుస సెలవులు..యథేచ్ఛగా తవ్వకాలు

**వర్ధన్నపేట-నవభూమి:** వరుస సెలవులు వస్తే అధికారుల పర్యవేక్షణ పూర్తిస్థాయిలో ఉండదనే నమ్మకంతో పలువురు అక్రమార్కులు ఎస్సారెస్పీ, చెరువులు, కుంటల్లో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారు.గుట్టుగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గోరంత అనుమతులు తెచ్చుకొని.. కొండలు కరిగిస్తున్నారు. దీపావళికి వరుస సెలవులు వస్తాయని తెలిసి..ఉప్పరపల్లి గ్రామంలో ఆరు వాహనాలు, 500 క్యూబిక్ మీటర్ల వరకు మట్టి తరలింపునకు ఈ నెల 4వ తేదీ వరకు అనుమతులు తెచ్చుకున్నారు. కానీ! వందల లారీల మట్టిని తరలిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. శుక్ర, శనివారాల్లో మట్టి తరలింపును అడ్డుకోగా..తమవద్ద ఉన్న అనుమతి పత్రాలు చూపుతూ.. పోలీసు అధికారులతో బెదిరింపులకు పాల్పడుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిబంధనల ప్రకారం తవ్వేలా పర్యవేక్షించాల్సిన అధికారులు.. పట్టించుకోవడం లేదు.ఉప్పరపల్లి నుంచి తరలిస్తున్న మట్టిని ఐనవోలు మండలం పంథిని గ్రామ శివారులో నిల్వ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై శ్రీనివాస్ శనివారం ఘటనా స్థలానికి చేరుకొని అయిదు లారీలను సీజ్ చేసి కేసులు నమోదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా తరలిస్తున్న మట్టి తరలింపును అడ్డుకోవాలని రైతులు కోరుతున్నారు.

